శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :— అధ్యక్షా, వారు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ గురించి చెప్పారు. ఈ క్వశ్చన్ దానికి సంబంధించింది కాదు. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ గురించి అంతకు ముందు ప్రశ్న వేసినప్పుడు దానికి ఈ హౌజ్‌లోనే సమాధానం చెప్పాను గౌరవ సభ్యులు వేదాంతరావుగారు కూడా అప్పుడు సభలోనే ఉన్నారని నేను అనుకొంటున్నాను. ట్రిబ్యునల్ గురించి ఎలాంటి చర్య తీసుకోవాలో ఆ చర్య తీసుకోవడానికి తగు పెడుతున్నాం.

Sri G. Vedantha Rao :—It is not about the Administrative Tribunal. It is a question of arbitrary allotment to various zones which has resulted in great injustice. Hundreds and thousands of petitions were filed before the Administrative Tribunal. Government is a party before it. It is strange to say that no complaints were brought to it.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—సర్వీస్ మేటర్స్‌లో మాత్రమే ట్రిబ్యునల్‌కు పోతున్నారు. This question relates to admission to educational institution mainly and also with reference to service matters. సర్వీస్ మేటర్స్‌లో వారు చెప్పినట్లు జోనల్ సిస్టంను గురించి క్వశ్చన్ చేసినట్లు ప్రభుత్వ దృష్టికి రాలేదు, కాని ట్రాన్స్‌ఫర్స్, ప్రమోషన్స్ మొదలైన వాటి విషయంలో ట్రిబ్యునల్‌కు పోవడం జరుగుతున్నది కాని ప్రత్యేకంగా ఈ చాప్టరీని ఛాలెంజ్ చేస్తూ ట్రిబ్యునల్‌లో కేసెస్ ఫైలు చేసినట్లు ప్రభుత్వ దృష్టికి రాలేదు.

శ్రీ పైడి శ్రీరామమూర్తి :—1975 అక్టోబర్‌లో ఈ ఎపాయింట్‌మెంట్స్ రిజనలైజేషన్ గురించి డిసైడ్ చేయడం జరిగింది. 1974లో ఎడ్యుకేషన్ గురించి అన్నారు కాని ఇప్పుడు వాళ్ళు ఇంటర్వ్యూ ఫేస్ చేస్తున్నప్పుడు ప్రైమరీ ఎడ్యుకేషన్ కంటిన్యూడ్‌గా ఎక్కడ చదివారన్నది చూస్తున్నారు ఈ రిజనలైజేషన్ ఉన్నందువల్ల లోయర్ కేడర్‌లో ఎపాయింట్‌మెంట్స్ విషయంలోగాని, ట్రాన్స్‌ఫర్ విషయంలోగాని చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పుడు ఆంధ్ర, తెలంగాణా డిప్యూట్ వచ్చినందువల్ల

ప్రెసిడెన్షియల్ ఆర్డర్ పైన 90 కోట్లు ఇచ్చి అభివృద్ధి చేయమన్నాడు. ఇప్పుడు ఈ డెవలప్‌మెంట్ బోర్డులకు సెంట్రల్ గవర్నమెంటు మనకు డబ్బు ఇచ్చేది లేదు, మనం వర్క్ చేసేది లేదు. అందువల్ల వాటిని ఎబాలిష్ చేస్తూ అంతా కూడా ఒకే యూనిట్‌గా చేస్తే బాగుంటుంది. సభ్యులలో చాలా మంది ఆదేవిధంగా భావిస్తున్నారు, నేను కూడా అదే అనుకొంటున్నాను కాబట్టి దానిని లీడర్ గారు పరిశీలిస్తారా?

Sri E. Ayyapu Reddy :—If this House passes a unanimous resolution for scrapping this G O., Government will certainly consider it.

(శ్రీ) వడ్డె రంగారావు :—ప్రత్యేకంగా ఈ విషయంలో అభిప్రాయాలను న్యాయశాఖామాత్యులు గ్రహించే ఉంటారు. నేను మనవిచేసేది ఏమిటంటే మన రాష్ట్రంలో అందరమూ కలిసి ఉండాలి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నిర్మాణాత్మకంగా ముందుకు వెళ్లాలంటే ఈ జోనల్ పద్ధతి పోవాలి. ఈ జోనల్ పద్ధతి వల్ల ట్రాన్స్‌ఫర్స్ మరియు ప్రమోషన్స్ వల్ల ఇబ్బంది కలగడమే కాకుండా ప్రజల మధ్య ఉండే అవినాభావ సంబంధం కూడా తొలగిపోతోంది. కాబట్టి ప్రజల్లో భావసామ్యతను కలుగజేయడానికి ఈ జోనల్ సిస్టంను తీసివేసి రాష్ట్రమంతటినీ ఒకే జోన్ క్రింద తీసుకురావడానికి ప్రయత్నం చేస్తారా?

Sri E. Ayyapu Reddy :—It is a matter of policy again.

9-50 a. m.

(శ్రీ) జి. మల్లికార్జునరావు:—జోనల్ ఫిక్సేషన్ దేనిని బట్టి చేస్తారు? నేటివిటిని బట్టి చేస్తారా? ఎక్కడైతే ఎప్పాయింట్ చేశారో దానిని బట్టి చేస్తారా? గవర్నమెంట్ దగ్గర ఎప్పిల్స్ ఎన్ని ఉన్నాయి చేంజ్ ఆఫ్ జోనల్‌కు?

(శ్రీ) ఇ. ఆయ్యపురెడ్డి:—మాటర్ ఆఫ్ యిన్‌ఫర్మేషన్‌కు జి.ఒ.కాపీలు పంపించమంటే పంపిస్తాను. ఇవన్నీ ఓల్డ్ జి.ఒ.లు. ఎప్పాయింట్‌మెంట్ ఆఫ్ నేటివిటి అనే దానికి సెపరేట్ ప్రశ్న వేయవలసి ఉంటుంది.

(శ్రీమతి) కె. ప్రభావతమ్మ:—ఈ జోనల్ సిస్టమ్‌లో ఎవరైనా ట్రాన్సఫర్ కావాలని అప్లికేషన్ పెట్టుకొన్నప్పుడు పబ్లిక్ యింటరెస్ట్ అయితే చేస్తాము పబ్లిక్ యింటరెస్ట్ కానప్పుడు మేము చేయము అని జి.ఎ.డి, నుంచి రిప్లయి యివ్వడం జరుగుతున్నది కనీసం భార్య భర్తలుగా ఉండే వారిని అయినా పబ్లిక్ యింటరెస్ట్ అనేది పెట్టుకోకుండా వారిద్దరినీ ఒకే జోన్‌లో వేసేఏర్పాటు చేస్తారా?

(శ్రీ) ఇ.అయ్యపురెడ్డి:—తప్పక చేస్తాము.

(శ్రీ) డి.సీతారామయ్య:— ఈ విషయం యిదివరకు ఎసెంబ్లీలో వచ్చినది. తెలంగాణాలో 800 పోస్ట్స్ వెకెన్సీ ఖాళీ ఉన్నప్పుడు నేను ఆప్రశ్న వేసి ప్రస్తావించడం జరిగింది. అక్కడ నుంచి సర్వీసెస్ బారో చేయమని మెడికల్ డైరక్టరేట్ జి.ఎ.డికి వ్రాస్తే సర్వీసెస్ బారో చేసి ఆ ప్రాబ్లెమ్ సాల్వ్ చేయడం

జరిగింది. అక్కడ సర్ప్లస్ కాండిడేట్స్ ఉంటే తీసుకోమని చెప్పడం జరిగింది. ఇది చాల కష్టతరమైనది. 879 డి. కాన్స్టిట్యూషన్ ఆఫ్ యిండియా ఎమెండ్మెంట్ వచ్చిన తరువాత ఇది మన సబ్జక్ట్ కాకుండా పోయింది. ఈ ప్రభుత్వం చాల ఎక్కువ ప్రయత్నం చేస్తే తప్ప ఈ హార్డ్షిప్ తొలగదు. కాబట్టి అటువంటి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— చేస్తామని చెప్తున్నాను. అవసరం అయితే రెప్యూకూడ చేద్దామని అనుకుంటున్నాము.

శ్రీ ఎమ్.ఆదెయ్య:— మంత్రిగారు సమాధానంలో జనరల్ పాలసీ ఎడాప్ట్ చేస్తే తప్ప సాధ్యం కాదు అని చెప్పారు. సంతోషం. ఇప్పుడున్న సిస్టమ్ ప్రకారంగా రంగారెడ్డి జిల్లాలో గాని, మరొక జిల్లాలో గాని ఏవిధంగా అయితే ఎప్పాయింట్ మెంట్ విషయంలో గాని ట్రాన్స్ఫర్ విషయంలో గాని ప్రత్యేకంగా రూల్స్ యిచ్చారో, అదే రూల్స్ తక్కిన జిల్లాలకు వర్తించేలాగా చర్య తీసుకుంటారా ?

Sri E. Ayyapu Reddy:—We note the suggestion of the Hon'ble member.

శ్రీ టి. అమృతరావు:—జోనల్ విధానం భార్యభర్తలను విడగొట్టే వరకి అయినట్లయితే అది చాల విచారించవలసిన విషయం. అందుచేత ప్రభుత్వం జోనల్ సిస్టమ్ పూర్తిగా తీసివేసి ఏ జిల్లాలో వాళ్ని అక్కడ ఉంచేదానికి ప్రయత్నం చేస్తారా? ఊరికే పాలసీ పాలసీ అంటూ పాలసీతోమమ్మల్ని చావమంటారా ? అది తెలియపరచ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఇ.అయ్యపురెడ్డి:—ఏ భార్యభర్తల గురించి అమృతరావుగారు చెబుతున్నారో మాకు అర్థం కావడం లేదు.

శ్రీ పి. జనార్దనరెడ్డి:—రీజినల్ యింబాలెన్స్ తీసివేయడానికి రీజినల్ బాలెన్స్ మెయిన్టెయిన్ చేయడానికి జోనల్ సిస్టమ్ పెట్టుకున్నాము అది యిమీడియేట్గా తీసివేస్తే మళ్ళీ యింబాలెన్సస్ రావచ్చు

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—తీసివేస్తామని చెప్పలేదు. వారు ఎందుకు అనుకుంటున్నారో ఆ మాట ? This is a matter relating to a policy and it can not be answered in a question hour.

శ్రీ వి. రామారావు :—ఎక్కువమంది కోరుతున్నారు యునానిమస్ రిజల్యూషన్ చేయడానికి.

Sri E. Ayyapu Reddy :—It is a policy matter and it cannot be answered in a question hour. క్వశ్చన్ అవర్లో యిన్ఫర్మేషన్ యివివిట్ చేయాలి గాని పాలసీ మాటర్ డిస్కస్ చేయడానికి పోతే it will be rather difficult.

శ్రీ వి. రామారావు :— లీడర్ గారు రిజల్యూషన్ మూవ్ చేయవచ్చుగదా?

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— దానిని గురించి కలిసికట్టుగా ఆలోచన చేయవలసి వున్నది. కలిసికట్టుగా నిర్ణయం చేసి మోడిపై చేస్తే తప్ప వేరే ఏమి కాదు

Arrears of Cess Payable to Zilla Parishad, Karimnagar by Singareni Collieries

380—

*8044–(N) Q.–Sarvasri K. Venkateswara Raa and D. Venkata Rao:—Will the Minister for Major Industries be pleased to state:

(a) whether the Singareni Collieries are in arrears of cess payable to Zilla Parishad, Kareemnagar;

(b) since how long the arrears are due to Zilla Parishad, Karimnagar;

(c) the reasons for non-payment; and

(d) the steps contempleted to effect recoveries?

గనుల, భూగర్భ శాఖ మంత్రి (శ్రీ ఎన్. వెంకటరెడ్డి) :— (ఎ) అవునండి.

(బి) 1–1–1975 నుండి 31–8–1981

(సి) సింగరేణి కాలరీసుకంపెనీ భాగాదారులలో ఒకరైన సిరుపూర్ పేపరు మిల్లు వారు కంపెనీపై సూట్ వేశారు. 1975 నుండి 1981 ఫిబ్రవరి వరకు కేంద్ర ప్రభుత్వం బొగ్గు విషయంలో ప్రతి ఫలంలేని ధరను నిర్ణయించింది ఆ సమయంలో కంపెనీ ఖర్చులు కూడా బాగా పెరిగి పోయాయి. వరుసగా ఆర్థికంగా వివరీత పరిస్థితి ఎదుర్కొనవచ్చింది.

(డి) ఈ 1981–82 లగాయితూ ఆర్థిక పరిస్థితిపై ఆధారపడి కంపెనీ వాయిదాల మీద బకాయిలను చెల్లించగలము.

(శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:—సమాధానం సరిగా వినపడలేదు. ఎన్ని కాలం నుంచి బకాయిలు రావలసి వున్నది. బకాయిలు చెల్లించకపోవడానికి కారణాలు ఏవి? ఎంత మొత్తం రావలసి వున్నది. కంపెనీ వారు ఎందుకు చెల్లించలేదు?

(శ్రీ ఎన్. వెంకటరెడ్డి :—రు. 5,18,00,000 లు బకాయి వున్నది. సెస్ రాయల్టీతో పాటు పర్మిట్ యిచ్చే ముందు వసూలు చేయవలెను. అయితే సింగరేణి కంపెనీ పరిధి నుంచి మినహాయించవలసిందిగా కోరినది. ఎందుకనగా సింగరేణి కంపెనీ ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న సంస్థ. ఈ సంస్థ నుండి కొనుగోలు చేయువారు చాల వరకు ప్రభుత్వ సంస్థలే. ఈ సంస్థలు ముందుగా పైకం చెల్లించవు. ఈ సంస్థ నుండి ఎక్కువ గూడ్స్ రైళ్ల మీద రవాణా చేయుట వలన క్రమ పద్ధతిలో అనుసరించుటకు కాదు లేదు. అందుచేత

ముందుగా చెల్లించే ఏర్పాటు మినహాయింపు కావలెనని వారు కోరిరి. వాడకందారులు చెల్లించినా, చెల్లించకపోయినా కంపెనీ రెండు మాసాలలో చెల్లించగలము అని అనినది ఈ విషయం పరిశీలనలో వున్నది.

(శ్రీ డి. వెంకటరావు :—రాజేశ్వరరావుగారు అడిగిన దానికి సమాధానం రాలేదు. నేను అడిగిన దానికి కూడ సరైన సమాధానం చెప్పలేదు. సింగరేణి కాలరీస్ నుంచి జిల్లా పరిషత్‌కు వచ్చే మొత్తం ఎంత ? అది యింతవరకు ఎందుకు యివ్వలేదు ? అది ఎప్పుడు యిప్పిస్తారు అని మేము కోరడం జరిగింది. దానికి నూటిగా సమాధానం చెపితే బాగా ఉంటుంది.

(శ్రీ ఎస్. వెంకటరెడ్డి :—జిల్లా పరిషత్‌కు కోటి 88 లక్షల రూపాయలు యివ్వాలి. సింగరేణి కాలరీస్‌కు ఈక్వెటి కింద రు. 4 కోట్లు యిస్తున్నాము ప్రతి సంవత్సరం. వారు కట్టలేదు కాబట్టి ఈక్వెటి ఈ సంవత్సరం మినహాయించుకొని ఈ సెస్‌కు జమ కట్టాలని ఆదేశాలు యివ్వడం జరిగింది.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—ముందు రు. 5 కోట్లు అని తరువాత కోటి పైచిలుకు అంటున్నారు,

(శ్రీ ఎస్. వెంకటరెడ్డి :—జిల్లా పరిషత్‌కు కోటి 88 లక్షల రూపాయలు యివ్వవలసి ఉంది.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: —కోటి 88 లక్షల రూపాయలు సింగరేణి కాలరీస్ సెస్ క్రింద కరీంనగర్ జిల్లా పరిషత్‌కు యివ్వవలసింది యిన్నాళ్ళ నుండి రాకుండా ఉండడానికి, చెల్లించడానికి కారణాలు చెప్పారు. వారు మినహాయింపు యివ్వాలని, అది ప్రభుత్వ రంగ సంస్థ అని. దాని బొగ్గు ఉపయోగించే వారు కూడ ప్రభుత్వ రంగ సంస్థ అని. ఇది కూడ ప్రభుత్వ రంగం. ప్రజల రంగం. అందులో స్థానిక స్వపరిపాలన కాబట్టి మినహాయింపులు యివ్వకుండా వెంటనే కోటి 88 లక్షల రూపాయలు సింగరేణి కాలరీస్ వారు కరీంనగర్ జిల్లా పరిషత్ నిర్దిష్టమైన తేదీ లోగా చెల్లించే ఏర్పాటు చేస్తారా ? కరీంనగర్ జిల్లా పరిషత్ వారు ఈ డబ్బును సుస్థిరమైన స్కూల్ బిల్డింగ్స్‌కు కళాశాల బిల్డింగ్ కార్యక్రమాలకు ఖర్చు పెట్టాలని తీర్మానం చేయడం జరిగింది. అది కూడ ప్రజాహిత కార్యక్రమం కాబట్టి ప్రభుత్వం ఈ అడ్డంకులు తొలగించి వెంటనే డబ్బు చెల్లించే ఏర్పాటు చేయిస్తారా ? ఎప్పటి లోపల చేయిస్తారు ?

(శ్రీ ఎస్. వెంకటరెడ్డి— వెంటనే ఆ డబ్బు కట్టవలసిందిగా ఆదేశాలు 10-00 a.m.
ఇవ్వడం జరిగింది. వారు '81–82 సాటికి వాయిదాలపై యీ డబ్బు చెల్లిస్తామన్నారు. అలా చెల్లించని పక్షంలో ఈక్వెటీ క్రింద మనం కట్టవలసిన 4 కోట్లలో నుంచి మినహాయించుకుంటామని నేను మనవిచేస్తున్నాను.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి — 1975 నుంచి యీ బకాయిలు వున్నాయి. అప్పటినుంచి ప్రభుత్వం అడుగుతూనేవుంది. అక్కడవున్న మేనేజింగ్ డైరక్టర్సు యీ పరిస్థితిని ఖాతరు చెయ్యడం లేదు. ఇప్పటికయినా, నెలో రెండు నెలలోవో అది ఇప్పించే బాధ్యత మీరు తీసుకుంటారా? ఈ సెస్ లేనందువల్ల

ఆ ఏరియాలో ఒక్క రోడ్డు కూడా కండిషన్‌లో లేదు. బొగ్గు తీసుకుపోయే లారీలు, పిల్లలు పోయే బస్సులు-ఒక్కటి కూడా నడవలేని పరిస్థితిలో వున్నాయి. ఈ జిల్లా పరిషత్తు రోడ్లు చాలా ప్రమాదకరమైన పరిస్థితిలో వున్నాయి. మీవల్ల, యూ డబ్బును రాబట్టకపోవడంవల్ల, జిల్లాకు పాడు వేరు వచ్చేటట్లుగా వుంది. అక్కడ రోడ్లు మంచిసీటి కొరకు ఏమీ చేయ్యలేక పోతున్నాం కాబట్టి, వెంటనే నెల రోజులలో దీనిని యిప్పించే బాధ్యత మీపై వున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. వెంకటరెడ్డి— జనార్దనరెడ్డిగారు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాము. 81—82 నాటికి వాయిదా పద్ధతిపై యిస్తామని అన్నారు. మొదటి వాయిదా, పెద్ద వాయిదా, ఒకటి రెండు నెలలలో యిప్పించేట్లు గట్టిగా నేను ప్రయత్నం చేస్తాను.

శ్రీ బి. సీతారామయ్య:— ఈ సింగరేణి కాలరీస్ లిమిటెడ్ వారు, ఖమ్మం జిల్లాలో కూడా చాలా బాకీలు వున్నారు. వీరి వ్యవహారం ఎట్లా వుందంటే చుంచుపల్లి అని కొత్తగూడెంలో ఒక భాగంగా వున్న ఒక గ్రామం వున్నది. అది పంచాయతి, దాని బ్రీతుకెంత. అక్కడ కూడా వీరు రు.82,2'6.64 పైసలు బాకీ వున్నారు. దీనివల్ల వారు కాలరీస్ కూడా ఇవ్వలేని పరిస్థితిలో వున్నారు. ఇది పెద్ద కంపెనీ. అక్కడకుపోయి అడగలేని స్థితి వుంది. దీనిని కూడా ఇప్పించే ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎస్. వెంకటరెడ్డి— తప్పకుండా పరియత్నిస్తాము.

శ్రీ బి. రామారావు — ఈ సెస్సు అన్ని ప్రాంతాలలోనూ ఉన్నది. జిల్లా పరిషత్తులకు చైర్మెన్ లేనందువల్ల కలెక్టరుకు దానిని చెల్లిస్తున్నారు. ఐతే,దానిని ఆ పార్లమెంటులలో అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించకుండా అలస్యం చేస్తున్నారు. ఏ ప్రాంతాలలో నయితే యూ మైన్స్ వున్నాయో ఎక్కడ సెస్సు చెల్లించాలో అక్కడ ఆ గ్రామ పంచాయతీలకు, సమితులకు యిచ్చే ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎస్. వెంకటరెడ్డి — సింగరేణి కాలరీస్ ఒక్కటే మనకు బకాయి వున్నది. వెంటనే రెవెన్యూ హెడ్‌కు మనం జమకట్టడం జరుగుతున్నది. దానిని ఏ రేపియోలో యిస్తున్నారో పంచాయతిరాజ్ డిపార్టుమెంటు వారు చెప్పాలి. సెపరేట్ కొశ్చన్ వేస్తే వారు చెబుతారు.

Starting of Komachettypally Project at Morepally TQ. R.R. District.

381—

8152 O.- Sarvasri V.B. Thirumalaiah and B. Machendra Rao:- Will the Minister for Minor Irrigation be pleased to state;

(a) whether there is any proposal to start Komachettypally Project at Morepally Taluk, R.R. District; and

(b) if so, when it will be started?

చిన్న తరహా నీటి పారుదల శాఖమంత్రి (శ్రీ సి. దాస్).(ఎ) అవునండి.

(బి) ప్రాజెక్టు అంచనా చిన్నతరహా నీటిపారుదల ఫిఫ్ ఇంజనీరుగారి పరిశీలనలో వున్నది.

శ్రీ వి. బి. తిరుమలయ్య:— సూపరింటెండెంగ్ ఇంజినీరు పరిశీలనలో వున్నది అంటున్నారు. దానిని ఎప్పట్లోగా చెయ్యగలరు? మంత్రిగారు హామీ యివ్వాలి.

శ్రీ సి. దాస్:—వది లక్షలు దాటిన స్కీమ్ను అన్నీ గవర్నమెంటుకు పోవలసి ఉంటుంది, ఇంతో పదిహేను రోజుల్లో గవర్నమెంటుకు పంపిస్తాము.

శ్రీ బి. మహీందరరావు:—చీఫ్ ఇంజినీర్ యిచ్చి కూడా రెండు మాసాలైంది, అతి త్వరలో చెయ్యాలని మంత్రిగారిని కోరుతున్నాను,

శ్రీ సి. దాస్:—త్వరలోనే పంపిస్తాం

శ్రీ సి. హెచ్. విఠల్ రెడ్డి.— ఈ కోవచెట్టిపల్లి ప్రాజెక్టుకు ఎవరు ఫౌండేషన్ వేశారు? ఎప్పుడు వేశారు? ఇప్పటి వరకూ దీనిని ప్రారంభించక పోవడానికిగల కారణమేమిటి? మాజీ ముఖ్యమంత్రిగారు ఫౌండేషన్ వేసిన మాట వాస్తవమేనా?

శ్రీ సి. దాస్:—ఆ వివరాలు నావద్ద లేవు

శ్రీ సిహెచ్, విఠల్ రెడ్డి:—మాజీ ముఖ్యమంత్రిగారు వేశారు. ఆ పథకానికి తిలోదకాలిచ్చారా? ప్రారంభిస్తారా, లేదా? చెప్పాలి.

శ్రీ సి. దాస్:—ఆ వివరాలు వారికి తెలిసి వుండవచ్చు. ఏ ప్రాజెక్టు ప్రారంభం చెయ్యాలన్నా నిధుల పరిస్థితిని బట్టి ఉంటుంది, దానిపై నేను గ్యారంటీ ఇవ్వలేను.

Assignment of Land to Landless Persons of Polkampally Village Kalvakurthi Tq.

382—

* 8033 (J) Q.-Sarvasri N. Narasimha Reddy and P. Janardhan Reddy:—Will the Minister for Revenue be pleased to state;

(a) whether the land measuring 900 acres in S.Nos. 406, 446, 497 and 562 of Polkampalli village of Kalvakurthy taluk (Mahboobnagar dist.) has been assigned to landless persons;

(b) if so, the No. of beneficiaries the No. to whom actual possession of land is given;

(c) the extent of land still available for assignment, and

(d) the steps taken to complete the assignment proceeding?

(శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:—(ఎ) అవునండి, 406, 449, 497, (562 కాదు) సర్వే నెంబర్లలో 808,68 ఎకరాల భూమివున్నది. దానిలో నుండి 247.00 ఎకరాల విస్తీర్ణాన్ని 83 మందికి కేటాయించడం జరిగింది.

(బి) ప్రయోజనం పొందిన మొత్తం 86 మందికి భూములు స్వాధీనపరచడం జరిగింది.

(సి) కేటాయింపు నిమిత్తం ఇంకా 61.68 ఎకరాల భూమి మిగిలివుంది.

(డి) సాగుకు పనికివచ్చే భూమిని యోగ్యులైన వారికి కేటాయించడం జరిగింది. 58 64 ఎకరాల విస్తీర్ణం చవిటినేల అయినందున సాగుకు పనికిరాదు. 3.04 ఎకరాల భూమి కొండప్రాంతం అందువల్ల వీటిని కేటాయించలేదు. వీటిని అభివృద్ధి చేయడానికి ఎవరైన ముందుకు వచ్చినట్లయితే, యోగ్యులైన వారికి కేటాయింపు చేయబడుతుంది.

(శ్రీ పి. జనార్ధన రెడ్డి:—ఈ భూమి కొరకు—మాకు కావాలని దరఖాస్తు పెట్టినవారి సంఖ్య ఎంత? చాలామంది వీవ వారు మాకు యీ భూములు కావాలని లోకల్ అపర్చ్యునిటీకు అప్లికేషన్సు పెట్టుకున్నారు. వారికి త్వరగా యిప్పించే ప్రయత్నం చేస్తారా?

(శ్రీ ఎన్ జనార్దనరెడ్డి—ఆ మిగిలిన భూమి చవిటినేల. అది కూడా పనికి వస్తుంది, చేసుకుంటామని అంటే యోగ్యులైన వారికి తప్పకుండా ఇవ్వడం జరుగుతుంది.

(మిస్టర్ స్పీకర్ ఇన్ ది చైర్)

(శ్రీ ఎస్. నరసింహారెడ్డి—ఇంకా మిగులు భూమి ఎంత వుంది? అది పంచకపోవడానికిగల కారణమేమిటి? ఆ భూమిని కొందరు రాజకీయంగా పలుకుబడిగలవారు కాజేయ్యడానికి ప్రయత్నిస్తున్నారని తెలుస్తున్నది, దానిపై ఏమి చర్య తీసుకుంటున్నారు?

(శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి —మనవిచేశాను, మిగులు భూమి 58.64 సెంట్లు వ్యవసాయానికి పనికిరానిది, చవిటి, నేల బంజా, ఎవరైనా వస్తే, అర్హులైన వారికి యివ్వడానికి సిద్ధంగా వున్నామని మనవిచేశాను. ఇందులో రాజకీయపార్టీలేమీ లేవు. ఇందులో మూడెకరాలు కొండ ప్రాంతం, దానిలో కూడావ్యవసాయం చెయ్యడానికి మేం సిద్ధంగా వున్నామని ఎవరైనా అంటే యివ్వడానికి సిద్ధంగా వున్నాం, ఇంతవరకు అప్లికేషన్స్ లేవు, ఎవరైనా వుంటే, అర్హులైనవారికి యివ్వడానికి సిద్ధంగావున్నాం.

L. A. Qs. Postponed from 5-5-1981 to 7-5-1981.

"VAKRENI" Reservoir in Maddikera Village, Kurnool District.

335—

*8043–C:—Sarvasri M. Yerraiah Reddy, M. Omkar and K. Satyanarayana:—Will the Minister for Revenue be pleased to state;

(a) whether the Government are aware of the fact that one land-lord by name Kothapeta Venkat Reddy of Maddikera Village in Pattikonda taluk, Kurnool Dist. has arranged to obtain about Rs. 70,000 as compensation for the Reservoir known as 'Vakreni' which is a public property situated in the said Maddikera village at the West Group, showing it as if it is in his surplus and belongs to him; and

(b) if so, the action taken thereon.

శ్రీ ఎన్ జనార్దన రెడ్డి:—(ఎ) మద్దికెర గ్రామంలోని 509 సర్వే నెంబరులో వక్కోణి (పెద్దబావి) గల భూమి శ్రీ కె. వెంకటరెడ్డికి చెందిన వ్యంత పట్టా భూమి. అది ప్రభుత్వ భూమి కాదు. అయన మొత్తం 80.18 ఎకరాల విస్తీర్ణముగల భూమిని మిగులు భూమిగా ప్రభుత్వానికి అర్పించారు. అందులో వక్కిరేణి వున్న స్థలం కూడా చేరి వున్నది. ఆ భూమి అప్పగింతకు భూసంస్కరణ ట్రిబ్యునలు అంగీకరించి వక్కిరేణితో సహా మొత్తం భూమి విలువను రూ.78,000/—గా నిర్ణయించాం. అయితే పై మొత్తాన్ని ఇంతవరకు ఆయనకు చెల్లించలేదు.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం ఓంకార్:—ఈ వక్రేణిని గ్రామస్తులందరూ కలిసి సమిష్టి ప్రయోజనం కోరకు నిర్మించుకుని తరతరాలనుంచి ఉపయోగించుకుంటున్న మాట వాస్తవం కాదా? రెండవది—యీ భూస్వామి మరికొన్ని వేల ఎకరాలు మీ ప్రభుత్వం యొక్క సీలింగు చట్టానికి రాకుండా—వెస్ట్ గూపు, వార్త్ గూపు, సౌత్ గ్రూపు ఈస్టుగూపు యిలావిభజించి ఆ పార్శ్వంలో దాచుకున్న విషయం మీ దృష్టి వచ్చిందా? ప్రజలంతా సంతకాలు పెట్టి పంపినారు.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి:—మొదలు వారు చెప్పింది—ఈ వక్కోణి అనేది ప్రజలందరు వాడుకుంటున్నారు, కాని, అది పట్టా భూమిలో వుంది. పట్టాలో, ఆయన అనుమతితో వాడుతున్నారు ఇప్పుడది ఆయన ప్రభుత్వానికి అప్పగించారు. రెండవది—వారు లాండ్ సీలింగ్స్‌లో వారు తప్పుడు డిక్లరేషన్ యిచ్చారన్నది. నిన్నటి వరకూ ఆయన పేరు కూడా వారికు తెలియదు పార్వతయ్య అనే ఆయన—నిన్ననే ఒక పెటిషన్ సెక్రెటేరియెట్‌కు చేరింది. దానిని పరిశీలించి, ఎంక్వయిరి చేసి, యాక్షన్ తీసుకోమని కలెక్టరుకు పంపించడం జరిగింది.

10.10 a.m.

శ్రీ డి.సమరసింహా రెడ్డి:—వక్కోణిని గురించి చెబుతున్నారు. 1961లో వచ్చిన సీలింగు చట్టం క్రింద డిక్లరేషనులో అది చూపించారా లేదా? చూపించినప్పుడు అది వారికి కంప్యూట్ అవదా?

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి:—చూపించారు.

శ్రీ ఎం.ఓంకార్:—కొన్ని వాస్తవాలు వారు చూడవలసి ఉంటుంది. టెక్నికల్ గా పట్టా భూములుగా వారి పేర ఉన్నప్పటికి వారి తాతల కాలంలో

గ్రామస్థులు ఉచితంగా వాడుకోవడానికి ఇవ్వబడింది. గ్రామస్థులందరు కొన్ని వేల రూపాయలు విలువైన శ్రమను చేసి నిర్మించుకున్నారు. పంపారెడ్డి అనే గ్రామ మునసబు కావాలని దానిని సాముదాయక ఆస్థిగా చూపకుండా వారి ఆస్థిగా చూపుతూ వచ్చారు. గ్రామంలో ఎవరిని అడిగినప్పటికి ఈ విషయం చెబుతారు, ప్రభుత్వం దానిని ఉచితంగా తీసుకున్నా ఫరవా లేదు. కాని 70 వేల రూపాయిల నష్ట పరిహారం ఇవ్వడం ఎందుకు? తీసుకుంటె ఉచితంగా తీసుకోండి, లేదా నష్ట పరిహారం ఇచ్చే సమస్య మాత్రం ఉత్పన్నం కాదు.

శ్రీ ఎన్.జనార్దన రెడ్డి:—నేను ఓంకార్ గారు కూర్చుని డిసైడ్ చేసేది కాదు. ట్రిబ్యునల్ డిసైడ్ కావాలి. పట్టాలోనిది, అందులోని యావత్తు ఆస్థి వారిది. మిగతా విషయాలు నాకు తెలియవు. గ్రామస్థులు వేల రూపాయల విలువైన శ్రమ చేసిన విషయం అందువల్ల కాంపెన్సేషన్ ఇవ్వకూడదని నాకు తెలియదు. ఏమైన ట్రిబ్యునల్ డిసైడ్ చేగువలసిందే కాని మరం చేసేది లేదు.

Missappropriation of Lakhs of Rupees by Village Munsiff of Iragavaram Village, Tanuku Tq.

353—

*8038–H :— Sarvasri K. Satyanarayana, M. Omkar and Smt. G. Dhanasuryavathi:—Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is also a fact that Mr. A. Ranganayakulu the Village Munisiff of Iragavaram Village in Tanuku taluk, West Godavari District has been indulging in tampering with the records and threatening the people for not to depose their witness before the enquiring Officer in the enquiry against him into the allegations wherein he has missappropriated some lakhs of rupees and manipulated the village revenue records;

(b) whether it is a fact that the villagers have submitted a memorandum in the 1st week of March of 1981 praying the Government that the deliquent be placed under suspension immediately; and

(c) if so, what action has been taken?

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:—(ఎ) ఇరగవరం గ్రామ మునసబు శ్రీ ఎ. రంగ నాయకులు రికార్డులను తారుమారుచేస్తున్నాడన్నమాట నిజంకాదు. రైతులు ముమారు ₹ 500 రసీదులు దాఖలుచేశారు. వాటిని పరిశీలించి, దుర్వినియోగం జరిగివున్నట్లయితే గ్రామమునసబుపై చర్య తీసుకోవలసిందనికూడా వారు విచారణాధికారి ఎదుట స్టేట్‌మెంట్లు ఇచ్చారు. కావున విచారణాధికారి ఎదుట సాక్ష్యం ఇవ్వరాదని ప్రజలను బెదిరిస్తున్నమాటకూడ నిజంకాదు. రసీదులు 1966 నుండి 1980 సంవత్సరాలకు చెందినవి కావున చిట్టాలమచూసి వా

పరిశీలించడానికీ కొంత వ్యవధి కావాలి. తనకు తహసీలుదారు పరిశీలన పనిని కొనసాగిస్తున్నారు.

(బి) (సి) గ్రామ మునసబును సస్పెన్షనులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఎట్టి మెమొరాండం అందలేదు. అయినప్పటికీ, శిస్తు వసూలుచేయడానికి గ్రామ మునసబును అనుమతించవలదని, విచారణ పూర్తిచేసేందుకు రెవిన్యూ అధికారులను ఆదేశించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ గ్రామస్థులు ఒక మెమొరాండాన్ని సమర్పించారు. 1-4-1982 న అది అందింది. విచారణ ఒరిపి తక్షణమే చర్యతీసుకోడానికై ఆ మెమొరాండాన్ని కలెక్టరుకు పంపించడం జరిగింది.

శ్రీ ఎం. ఓంకార్:—గ్రామ మునసబు ఎ అక్కడే ఉంచి విచారణ జరిపించడం వల్ల న్యాయం జరుగదు అతడు రికార్డులు తారుమారు చేస్తున్నారని అనేకమైన ఆధారాలతో గ్రామస్థులు కలెక్టరుకు ఇతరులకు విన్న వించుకున్నారు. తహసిల్దారు ఆయన ప్రభావంలో పడి న్యాయం చేయడం లేదని చెబుతున్నారు ప్రిస్టేజి పోకడా న్యాయం జరిగేట్లు చూస్తారా? గ్రామమునసబు చాలా ఇన్ ఫ్లూయెన్స్ ఉన్న వ్యక్తి.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి:—ప్రిస్టేజి పశ్నే కాదు, న్యాయం చేయాలంటే ఏమి చేయాలో వారిని సలహా చెప్పమనండి. తహసిల్దారు ఇంక్వైరీ చేస్తున్నాడు. ఆయన చాలడంలేదు డిప్యూటీ కలెక్టరు చేత చేయించాలంటే నాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎం.ఓంకార్:—గ్రామ మునసబును సస్పెన్షన్ లో ఉంచి డిప్యూటీ కలెక్టరు చేత —

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి:—ప్రైమా ఫేసీ కేసు లేకుండా ఇక్కడనుంచి సస్పెన్షన్ చేస్తూ ఆదేశాలు ఇవ్వడానికి లేదు.

శ్రీ డి. సత్యవారాయణ:—ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసాడనే దానిపై తహసిల్దారు ఇంక్వైరీ లో కాని ఆర్.డి.వో ఇంక్వైరీలో కాని పెండింగ్ ఇంక్వైర్ సస్పెండ్ చేసే అధికారం ప్రభుత్వానికీ ఉందా?

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి:—లేదనే చెప్పాను.

శ్రీ ఎం. ఓంకార్:—ఆయన ఇదివరకు సస్పెండ్ చేయబడ్డాడా?

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :— చేసాను, తరువాత రెయిన్ స్టేట్ చేసారు.

శ్రీ ఎం. ఓంకార్:—ధనాన్ని దుర్వినియోగం చేసిన దానిపై సస్పెండ్ చేసారు. అది డ్రాప్ కాకుండా రెయిన్ స్టేట్ చేసారు. తిరిగి కేసులు ఆయన మీద వస్తే ఆయనను అక్కడే ఉంచి తహసిల్దారు చేత విచారణ చేయిస్తున్నారు. న్యాయం జరుగుతుందా అని అడుగుతున్నాను. ఆయన్ను సస్పెండ్ చేసి విచారణ చేయించండి.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి:—న్యాయం జరగడానికి సస్పెండ్ చేస్తే కాదు. దీనిని సరిగా జరిగేట్లు చూడమని కలెక్టరుకు ఇన్ స్ట్రక్షన్స్ ఇస్తాను. ఏమీ లేకుండా ఇక్కడ నుంచి సస్పెండ్ చేయాలంటే ఎట్లా?

ఎం.ఓంకార్ :—ప్రైమా ఫేసీ కేసు ఉంది. తిరిగి ఆటువంటి ఆరోపణలే వచ్చాయి. అతడు ఇన్ ఫ్లూయెన్స్ ఉన్నవాడు కనుక తప్పిపోడు ఆకనికే అనుకూలంగా ఉన్నాడు. సస్పెన్షన్‌లో పెట్టి డిప్యూటి కలెక్టరుతో విచారణ చేయిస్తారా?

మిస్టర్ స్పీకర్ :— జవాబు ఒక సారి చెప్పారు.

400 నెం రు ప్రశ్న నాట్ పెర్మిడ్.

Annoucement Made By The Hon. Speaker

Mr. Speaker.—I am to annouce to the House that the answers to *116 starred Questions nd 60 Unstarred Questions received from the Govern ment till 5–00 p.m on 6th May, 1981, are placed on the Table of the House today. They will form part of the proeeedings* A copy each of these answers will be sent to the Members who have given notice of the Questions and another set of answers (Starred and Unstarred) will be placed in the Legislature Library for the use of Members.

BUSINESS OF THE HOUSE.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :— ప్రకాశం జిల్లాలో సుబిన్ ప్రతిఅమ్మకం విషయంలో ఆడోళన పడుతున్నట్లు రూలు 329 క్రింద ఒక నోటీసు ఇచ్చాం. దానిని ఎడ్మిట్ చేసారు. ఈ వేళ బిజినెస్‌లో లేని వ్యవహారం మంత్రి గారితో చెప్పిస్తే బాగుంటుంది.

MR. SPAEKER:— Yes.

Sri S. Jaipal Reddy:— Sir, the Chief Minister has stated that the A. C. B. Enquiry in regard to the incident brought before the House, has not been withdrawn But the Minister, day b fore yesterday categorically stated that the A.C B. Enquiry has been withdrawn Which of Statement is true ? Under what Motion, we have to seek a clar fication ?

MR. SPEAKER :— I will consider it.

శ్రీ పి సుబ్బయ్య :— సుబిన్ ప్రతి రైతులు చాలా పెద్ద కష్టానికి గురి అయివారు. వారు పెట్టిన పెట్టుబడులు గాకుండా నానా అవస్థలు పాలు అవుతున్నారు, క్వింటాలు రు. 610 లు మద్దతు ధర ప్రకటిస్తే ఖర్చులు అవుతాయా అని ప్రశ్నించుకుంటే ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేదు, ఇప్పుడు దాదాపు 40 వేల బేళ్ళ సుబిన్ ఉంటి గుంటూరు, ప్రకాశం జిల్లాలో ఉంది. వెంటనే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు కలుగచేసుకుని రైతుల వద్ద పేరుకొని ఉన్న సుబిన్ ప్రతిని కొనాలనేది ఒకటి. మద్దతు ధర కనీసం రు. 820 లైనా ఉంటే తప్ప గిట్టుబాటు కాదు. ఈ విషయంలో ఇటీవల గుంటూరులో కూడా

*Printed separately in Legislative Assembly Proceeding dated 7th May 1981 Part II (Vol. VIII Book No.4)

జరిగింది. వారు కొనుగోలు చేయక విలవలుంచే మారుచేరులో రైతులుపోయి ఆందోళన చేయడం, పోలీసులు గాలిలో కాల్పులు కాల్చడం జరిగింది. రైతాంగంలో చాలా ఆందోళన ఉన్న పరిస్థితి గమనించి మంత్రి గారు కలుగ చేసుకుని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు మార్కెట్‌లోనికి వచ్చి రు. 850 లు రేటున కొనుగోలు చేసేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వి. శోభనాదీశ్వరరావు:— అధ్యక్షా, ఒక విషయం తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకొన్నాను. రెండు సంవత్సరాల క్రిందట 1100 రూపాయలకు కొన్నారు. క్రిందటి సంవత్సరం 950 రూపాయలకు కొన్నారు; ఈ సంవత్సరంలో ఎరువుల ధరలు 60,70 రూపాయలు పెరిగాయి. కాటన్ కార్పొరేషన్ వారు అన్నంభోట్లపాలెం, కాంద్రవాడు మొదలైన కేంద్రాల్లో 840 రూపాయలకు కొనుగోలు చేయటం ప్రారంభించాయి. 5010 బేల్స్ కొన్నారు. తరువాత ఏం వచ్చిందో తెలియదు కాని 875కు కోంటామని అంతకు మించి కొనటానికి తాము సిద్ధంగా లేమని చెప్పారు కనీసం వేయి రూపాయలైనా లేనిదే మేము ఇవ్వము అని రైతులు అన్నారు. కొద్ది రోజుల క్రితం తను ఛాంబర్‌లో ఎగ్రికల్చరల్ మినిష్టర్ గారు పి.పి.ఐ. రిప్రజెంటేటివ్ రాజగోపాల్‌తో మాట్లాడా, తాను అని చెప్పాను. ఆ తరువాత విషయాలు మాకు తెలియవు. ఆ రోజు కూడా మేము చెప్పాము,మహారాష్ట్రలో కాటన్ కొనుగోలు విషయంలో రిజర్వ్ బ్యాంక్ 6, 7 కోట్లు ఎడ్వాన్సు చేసిందని చెప్పాము. గత సంవత్సరం మెస్తా విషయము వచ్చినప్పుడు అప్పటి వ్యవసాయ మంత్రి వెంకట్రావు గారు రిజర్వ్ బ్యాంక్ నుండి డబ్బు తీసికొని శ్రీకాకుళం జిల్లాలో కొనుగోలు చేయటం జరిగింది.

Since our State Government is supplying huge quantity of food grains to Central Pool, we are facing difficulties.

మనం ఫుడ్ గ్రైయిన్స్ విషయంలో ప్రతిసారీ కేంద్రప్రభుత్వానికి సహాయం చేస్తున్నాము. మన స్టేటులో సువిన్ ప్రవృత్తి రెండు జిల్లాలలో మాత్రమే వుంది. మన వ్యవసాయ శాఖ మంత్రిగారు ప్రధాన మంత్రితో కేంద్ర ప్రభుత్వ ఫైనాన్స్ మినిష్టరుతో మాట్లాడి రిజర్వ్ బ్యాంకునుండి 6, 8 కోట్లు తెప్పించుకొని వేయిరూపాయలకు తక్కువ కాకుండా కొనుగోలుచేసి రైతాంగాన్ని ఆదుకోవాలి. కాంగ్ స్టేబుల్ ప్రవృత్తి పండించాలని వారిని ప్రోత్సహిస్తే వారు పండించారు. ఇప్పుడు మీరుచానిని కొనుగోలు చేసే ఏర్పాట్లు చేయకపోతే ఆ రైతాంగానికి అన్యాయం చేసినవారవుతారు కనుక వెంటనే రిజర్వ్‌బ్యాంకు నుండి ఫండ్స్ తెచ్చి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. భాస్కరరావు:— అధ్యక్షా, ఈ కొద్ది సమయంలో చిన్న స్టేటు మెంటు తయారు చేయించాను. సువిన్ రకం ప్రవృత్తిని మార్కెటింగ్ చేసే విషయమై 8-8-81న, 8-4-81న శాసన సభలో నేను చేసిన వివరణలు గౌరవ సభ్యులకు తెలుసు. భారతీయ ప్రవృత్తి సంస్థను ఎంతో వత్తిడి చేయగా 14-8-81 నుండి మన రాష్ట్రంలో కొనుగోలును ప్రారంభించింది అయితే ఆ సంస్థ 2-4-81

నుండి కొనుగోలును ఆపివేసింది. మన రాష్ట్రంలో జరిగే 2 లక్షల 88 వేల టన్నుల సువిన్ ఉత్పత్తిలో 7200 క్వింటాల్స్ మాత్రమే భారత సంస్థవారు కొనుగోలు చేశారు. అయితే ప్రైవేటు వ్యాపారస్తులు 800 నుండి 850 రూపాయల వరకు రేటు పెంచి 60, 825 క్వింటాల్స్ కొనుగోలు చేశారు. అయినప్పటికి మనవద్ద యింకా 2 లక్షల క్వింటాళ్ళ ప్రత్తి మిగిలివుంది. తిరిగి మార్కెట్‌లోనికి పంటనే ప్రవేశించి కొనుగోలు ప్రారంభించవలసిందిగా భారత ప్రత్తి సంస్థను ఆదేశించవలసిందని ఈ ప్రభుత్వం 10-4-81వ కేంద్రాన్ని గట్టిగా కోరింది. ఆ తరువాత ఏప్రిల్ ఆఖరి వారంలో కేంద్ర వాణిజ్య మంత్రితో ఈ విషయం గురించి స్వయంగా చర్చించి ప్రత్తి సంస్థ కొనుగోలును ఆపివేయటం వల్ల ఏర్పడిన దుర్భర పరిస్థితిని ఆయనకు చెప్పటం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా భారతీయ ప్రత్తి మిల్లుల ఫెడరేషన్‌తో సంప్రదించి ఈ రకం ప్రత్తిని మరింతగా కొనుగోలు చేయవలసిందని చెప్పటం జరిగిందని మనవి చేస్తున్నాము. ఇప్పటికే వారు 62,500 క్వింటాళ్ళకుపైగా కొనుగోలు చేసినట్లు తెలిసింది మరో లక్షా 40 వేల క్వింటాళ్లు దశలవారీగా కొనుగోలు చేయటానికి సుముఖంగా వున్నట్లు తెలియ చేశారు. రిజర్వ్ బ్యాంకు ప్రస్తుతం విధిస్తున్న పరపతి నిర్బంధ పరుషను వెలా పదిహేను రోజులు అవసరాన్ని మించి నిల్వ చేయటంలో వున్న నిర్బంధం ప్రత్తి కొనుగోలు విషయంలో ఆటంకంగా వుందని తెలియ చేశారు, అది గాడా తీర్చటానికి సిద్ధంగా వున్నామని తెలియచేసారు. ఆయినా ఐ.సి యమ్ వారు ముందుకు రాలేదు. వారు రానవ్వడు పైవేటు కంపెనిలను అడగటం జరిగింది. వారు వచ్చారు. గ్రౌండ్‌నట్స్‌వుల్ కాటన్ 10, 12 మిల్లులు తప్ప ఎక్కువ మిల్లులు వాడటం లేదు. అందువల్ల వారు ముందుకు రావటం లేదు. ప్రత్తి సంస్థ వారు 675 రూపాయలకు మొత్తం ప్రత్తిని లిఫ్ట్ చేయటానికి సిద్ధంగా వున్నామని చెబుతున్నారు. ప్రభుత్వం నిర్ణయం చేసిన ప్రకారం ఆరేటుకు తప్ప మార్కెటు రేటుకు కొనటానికి పిలు లేదని చెప్పారు. షార్ట్‌స్టేపుల్ కొన్నప్పుడు లాంగ్ స్టేపుల్ కొనటానికి ఒబ్బంది ఏమిటని అడిగితే షార్ట్‌స్టేపుల్‌ను ఇతర దేశాలనుండి దిగుమతి చేసుకొనటానికి లైసెన్సు ఇవ్వలేదు కనుక కొన్నాము, ఇది కమర్షియల్ చేసుకొనే వ్యవహారం అని వారు సాకులు చెబుతున్నారు. నిన్న మొన్న ఈ రోజు అసెంబ్లీ కి వచ్చే ముందు ఉదయం కాటన్ కార్పొరేషన్ చైర్‌మన్ తులకర్ణితో మాట్లాడాను. 675 రూపాయలకు లిఫ్ట్ చేస్తానని ఆయన ప్రామిస్ చేసారు. అది రైతుకు గిట్టుబాటు ధరకాదని వారు దానికి సిద్ధంగా లేరు. అది గిట్టుబాటు ధరకాదని మనందరకూ తెలుసు గౌరవ సభ్యులు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను. ప్రభుత్వపరమైన మిషనరి లేదు. మన డబ్బుతో కొనటానికి ముఖ్యమంత్రిగారు చెప్పారు, కాటన్ కార్పొరేషన్ ఈ రాష్ట్రంలో పెడితే బాగుంటుదనే ఆలోచన ప్రభుత్వానికి వుందని. రైతాంగాన్ని ఆ పంట వేయండి అని చెప్పి దుర్మార్గమైన బుద్ధితో చేసిన పని ఇది. ఐ సి యమ్ వారు ఆ రోజు 1000, 1100 రూపాయలు ఇస్తామని వేయించి ఈ రోజు బ్యాంక్ ఆవుట్ అయితే ప్రభుత్వం ఏమి చేయగలదు?

ఇండియన్ కాటన్ మిల్స్ ఫెడరేషన్ వారు సేసాడు. వారు చాలా పెద్దవాళ్ళు. అటువంటి కంపెనీ వారు మన మాటలు వినటం లేదు.

Mr. Speaker:—Whether the long staple cotton is imported?

శ్రీ. ఎన్. భాస్కరరావు —నేను ఈ మధ్య కేంద్ర వాణిజ్య మంత్రిని అడిగాను, ఇంపోర్టు లైసెన్స్ ఇస్తున్నారా అని మీ దగ్గరకు వచ్చి లాంగ్ స్టేపుల్ ప్రతి కొనేవరకూ షార్ట్ స్టేపుల్‌కు లైసెన్స్ ఇచ్చే సమస్య లేదు. అని వారు వాగ్దానం చేసారు, దానికి కారణం కొంతమంది మిల్లర్స్ మేము కొనటానికి సిద్ధంగా వున్నామని ఫోన్ చేస్తున్నారు. ఇవాళ రేటు కొంత కొంత రాబోతున్నారని తెలుస్తోంది.

శ్రీ. కె. చంద్రమౌళి :—కాటన్ కార్పొరేషన్ వారు కాని, ఇండియన్ 10-30 a.m.
కాటన్ మిల్స్ ఫెడరేషన్ వారు, కాని కొనటానికి సిద్ధంగా లేనప్పుడు ఎక్స్‌పోర్టు చేయటానికి అవకాశం ఇస్తే ఎగబడి కొంటారు.

శ్రీ. ఎస్. భాస్కరరావు:—ఎగుమతి చేయటానికి లైసెన్స్ ఇవ్వండి అని కేంద్ర వాణిజ్య మంత్రిగారిని అడగాను. ఆలోచించి చెబుతామన్నారు.

శ్రీ. పి.శోభనాద్రీశ్వరరావు:—లోగడ నాటు పొగాకు విషయంలో ఇటువంటి పరిస్థితి వచ్చినపుడు మన ప్రభుత్వం స్టేటు ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా కొనిపించారు. ముందు మీరు కొనండి. మీ నుండి పెద్ద పెద్ద మిల్లుల వారు రూపాయి నష్టం లేకుండా కొంటారు. మీ డబ్బు మీకు వస్తుంది ఆ కార్యక్రమం తీసుకొంటారా?

శ్రీ. ఎన్. భాస్కరరావు :—నాటు పొగాకు విషయంలో దెబ్బతిని కోటి 18 లక్షల రూపాయిలు చేతులు కాల్చుకొన్నాము. లొందరవడి కొంచే ప్రభుత్వం ఏమవుతుందో ఆలోచించాలి. రైతులకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో వ్యాపారస్తులను మెడవంచి కొనిపించాలని ప్రయత్నిస్తున్నాము.

శ్రీ. పూల సుబ్బయ్య :—పొగాకులో వచ్చిన పరిస్థితి దీనిలో కూడా వస్తుందనుకోవటం పొరపాటు. నాటు పొగాకు మాదిరిగా రంగులేదు. ప్రభుత్వం తప్పనిసరిగా రైతులకు సహాయం చేయండి. ఎక్స్‌పోర్టు లైసెన్స్ అయినా ఇప్పించండి. లేదా ఏదైనా ఏజన్సీతో కొనిపించండి.

శ్రీ. కొరటాల సత్యనారాయణ :—చాలా సందర్భాలలో చేసిన వాగ్దానాలు పట్టివాగ్దానాలుగా మిగిలిపోతున్నాయి. మంత్రిగారు నాటుపొగాకు విషయం చెప్పారు. ఆ నష్టానికి కారకులు ఎవరో అందరకూ తెలుసు. కొనటం తప్పుకాదు. అమ్మకంలో అధికారులు చేసిన అకృత్యాలు వున్నాయి. వాటిని విచారణ చేయిస్తే రుజువు చేయటానికి మేము సిద్ధంగా వున్నాము.

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ఇన్ ది ఛైర్)

ప్రభుత్వం వారే ఇచ్చి బ్యాంకులను క్రెడిట్ ఇవ్వమనండి. 75 పర్సంటు ఆఫ్ ది కాస్ట్ రైతులకు ఇప్పిస్తే వారు వేర్ హౌసెస్‌లో పెట్టుకొని నిల్వ చేసుకొంటారు.

కాంగ్రేస్‌పేపుల్ ఈ లేఖంలో ఎక్కడా లేదు. ఎగుమతి ఆర్డర్ సంపాదించండి. అది వస్తే మంచిది లేదా మిల్లర్ దిగివచ్చేవరకూ బ్యాంకుల ద్వారా 75 పర్సంటు అప్పు ఇప్పించండి.

(శ్రీ వరదారెడ్డి:—పొగాకు ఐ. ఎల్. టి. డి. ఇతర వ్యాపార సంస్థల చేతులలో వుంది. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ కాని, ఎన్. టి. పి. కాని రైతులనుండి నేరుగా కొనాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎన్. భాస్కరరావు:—గౌరవ సభ్యులు చెప్పిన విషయాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. రైతులను దోచుకొని మధ్యదళారీలు తింటున్నారన్న విషయంలో సందేహం లేదు. కాటన్‌లో వారు చేసిన ద్రోహం నేను చూస్తున్నాను. నెల రోజులనుండి ప్రభుత్వం నిస్సహాయ స్థితిలో వుంది. ఐ. సి. యమ్ వారే మీరుకాటన్ వేయండి, వేయి రూపాయలు ఇస్తామని చెప్పి రైతులను ఉత్సాహపరచి, విత్తులు ఇచ్చి ఇవ్వడు బ్యాకు అవుట్ అయితే

(శ్రీ కొరటాల సత్యనారాయణ:—మంత్రులు కూడా చెప్పారు.

(శ్రీ ఎన్. భాస్కరరావు:—వారు బ్యాకు అవుట్ అయి కొనకుండా దాక్కున్నారు దానికి కారణం ఏమిటని మన ఆఫీసర్స్ విచారిస్తే వచ్చిన ఇన్ఫర్మేషన్, ఇట్లా కొంతకాలం కంట్రోలు చేస్తే ధర తగ్గుతుంది, రు|75 కే అమ్ముకొంటారు అని వారి ఆలోచన పై్రయివేటు ట్రేడర్స్‌ను దించాలని ప్రయత్నిస్తున్నాము. ప్రభుత్వ కృషిలో లోపం లేదు. బ్యాంకు ఫెసిలిటి ఇప్పిస్తాం అని చెప్పాము. దానికి సముఖంగా లేరు. రైతాంగానికి మార్కెటు రేటు ఇప్పిద్దామని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. 75 పర్సంటు డబ్బు ఇస్తారా అని సభ్యులు అడిగారు. నేను, నా తోటి మంత్రి హనుమయ్యగారు చిలకలూరిపేట వెళ్లినప్పుడు మీరు చాలా కోవాలంటే చాచుకోండి, మీకు వాడుకోటానికి తాత్కాలికంగా 10, 20 వేలు వడ్డీలేకుండా ఇప్పిస్తాం అని చెప్పాము. నెల రోజులకు 10 వేల రూపాయలు వడ్డీ లేకుండా, రెండో నెలలో కట్టకపోతే 2, 4 పర్సంటు వడ్డీ వసూలు చేసి వసూలు చేసి రైతాంగాన్ని ఆదుకోటానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని చెప్పటం జరిగింది. ప్రభుత్వం లోపం చేస్తున్నదని భావించకూడదు. నిన్ననే చిలకలూరిపేట గౌరవ సభ్యులు 825 రూపాయలకు కొంటున్నారని చెప్పారు.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:— రైతాంగానికి 75 పర్సంటు అప్పు ఇప్పించటానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. దానిని వెంటనే ఇంప్లిమెంట్ చేస్తారా?

(శ్రీ ఎన్. భాస్కరరావు:—ఇంప్లిమెంట్ చేయటంలో లోపం లేదు, వారు వాడుకొంటున్నారా అడుగుతున్నాను. వాడుకోటానికి మీరు చేయవలసింది చేయండి, మేము ఇవ్వటానికి సిద్ధంగా వున్నాము.

(శ్రీ పి. జనార్దనరెడ్డి:— అధ్యక్షా, మనం ఇక్కడ ఏకగ్రీవంగా తీర్మానం చేశాము. ఖాండ్వా పూవా సెక్షన్‌ను సౌత్ సెంట్రల్‌లో కలపాలని వాల్తేరును క్లోజ్ చేయకూడదని. దీని విషయంలో.—

Mr. Deputy Speaker:—Minster also said that he would take it up.

(శ్రీ) పి. జనార్దనరెడ్డి:— తిరుపతిలోని కోచెన్ ఫ్యాక్టరిని నగానికి తగించారు బిట్రగుంట ఎలక్ట్రిక్ వర్క్‌షాప్, కాజీపేటలోని ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరి విషయాలు ఏమయ్యాయో తెల్పాలి. రైల్వే మంత్రిగారు విన్న వచ్చారు. మన మంత్రిగారు వారితో ఏమి మాట్లాడారో చెప్పాలి. కోచ్ ఫ్యాక్టరి విషయం గురించి బాగారెడ్డిగారు కౌన్సిల్‌లో చెప్పినట్లు వచ్చింది.

Mr. Deputy Speaker: Speaker also wrote letters to the railway ministry and that will be done.

MATTERS UNDER RULE 329.

re: (1) Sale of a building at Narayanaguda belonging to the Excise Department.

Sri E. Ayyapu Reddy:—Sir, Neither the office building of the Deputy Commissioner (Excise), Hyderabad nor any land of the Government Distillery, Narayanaguda is sold 4 months back. The sale of any Government building or the land belonging to the distillery is also not contemplated. The Joint Director of Distilleries and Superintendent of Distilleries were instructed by the Commissioner of Excise to make a spot inspection of the house bearing No. 3-5-1010 in Narayanaguda locality and also the land said to be under sale near the Narayanaguda Distillery. On their spot inspection and enquiry it is found that the said house is a private building and it belongs to Smt. Shakuntala Bai, wife of Babu Rao Dayal, Advocate. She has been the owner of the house for 25 years. It is also learnt that his house has not been sold to anybody during the last 4 months. The vacant land adjacent to the above house and adjacent to the Government Distillery, Narayanaguda is not a Government land and it belongs to one Shri Mohd. Sultan, who is a joint owner of the land.

(శ్రీ) సి హెచ్. రాజేశ్వరరావు:—మంత్రిగారి సమాధానములో మొదట 10-40 a.m.
లేదు అన్నారు తరువాత దాచాపు మేము అనుమానపడినట్లు నిజమే అనే విధంగా చెప్పారు. అయితే అది ప్రభుత్వ ఆస్తి కాదు ప్రయివేటు ఆస్తి అన్నారు. ఆ బిల్డింగు ప్రాముఖ్యం అమ్మడు అయిపోతున్నది. 25 సంవత్సరాల నుండి ప్రయివేటువారి కిందనే వుందంటున్నారు. 50 సంవత్సరాల నుండి ప్రభుత్వానిదని ప్రభుత్వం అనుకుంటున్నది. ఏమైనా ప్రభుత్వం డైటెల్ డీడ్స్ ఎగ్జామిన్ చేసి వాస్తవం ఆలోచించవచ్చుగదా. అందులో అనుమానం వుంటే అటు వైపున బలం ఎక్కువగా ఉందనిపిస్తే ఎగ్జామిన్ చేసి ప్రభుత్వం సాటిస్ ఫై అవాలిగదా. ప్రభుత్వం మరొకసారి పరిశీలన చేసి ప్రభుత్వ ఆస్తి అవునో కాదో తెలుసుకోవడం మంచిదిగదా. ప్రభుత్వ ఆస్తులను కూడ ప్రైవేటు వ్యక్తులు ఏవో డాక్యుమెంట్సు సృష్టించి తమవి అని స్వాధీనం చేసుకొని అమ్ముకుంటున్న సంఘటలు ఎన్నో

వున్నవి. ఈ స్థల నిర్ధారణ చేయడానికి మరొకసారి ఎందుకు ప్రయత్నం చేయకూడదు?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—పైటిలు డీడ్స్ మరొకసారి పరిశీలన చేయమని చెప్పడం జరుగుతుంది.

re :(2) Organised pick-pocketing rampant in the twin cities.

శ్రీ సి హెచ్.విఠల్ రెడ్డి:—అధ్యక్షా, రాజధాని నగరములో—హైదరాబాదు సికింద్రాబాదు నగరాలలో—జేబు దొంగలు విస్తృత స్థాయిలో విజృంభిస్తున్నారు. ప్రయాణీకులవద్ద వున్న డబ్బుమ వేల, లక్షల రూపాయల స్థాయిలో కొట్టివేస్తున్నారు. ఇది ఒక తీవ్రమైనటువంటి దోపిడి పద్ధతి ఈ సంబంధంగా మాజీ కమీషనరు పవిత్రన్‌గారు సుదీర్ఘమైనటువంటి వివరాలతో కూడిన ప్రకటనను చేశారు. నాంపల్లిస్టేషను నుండి సికింద్రాబాదు స్టేషను వరకు పోలీసువారికి సంబంధం వుంది, ఎస్.ఐ మిగతా వారికి సంబంధం వుందని వివరాలతో వారు ప్రకటన చేశారు. మాజీ పోలీసు కమీషనరు, పవిత్రన్‌గారు దీనిని పోలీసువారు పోత్సాహిస్తూ వుంటే పోలీసువారికి సంబంధం వుంటే యీ జేబు దొంగలను ఎట్లా పట్టుకుంటారు? అందుకని ప్రత్యేకంగా ఏమైనా సెల్ పెడతారా? కనీస విజిలెన్సుకైన అప్పజెప్పుతారా? ఇలా అవకతవకలతో వున్న పోలీసు యంత్రాంగాన్ని ఏ విధంగా మారుస్తారు? ఏ విధంగా చికిత్సచేసి సరైన పద్ధతిలో పెడుతారు? ఈ జేబు దొంగలను ఏ విధంగా అరికట్టేస్తారు? మంత్రిగారు చెప్పవలసిన అవసరం వుంది. తీసుకోబోయే చర్య గురించి చెప్పవలసిన అవసరం వుంది, ఏదో చర్య తీసుకుంటామని సమాధానం చెప్పటం సరైనది కాదు. నిర్మాణాత్మకమైన మార్పులు తీసుకురావలసిన అవసరం వుంది. మంత్రిగారు ఒకవిధమైనటువంటి కాంపేస్ పెట్టి మార్పు తీసుకువచ్చి వారిని అరికట్టడానికి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టమైన ప్రకటన చేయాలని మీద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ కె.ప్రభాకరరెడ్డి.—అధ్యక్షా, గత రెండు మూడు రోజుల నుండి యిదే చర్య జరుగుతున్నది, ప్రత్యేకంగా హైదరాబాదు నగరములో నేరాల గురించి దోపిడిల గురించి గాని చాని గురించి తగిన చర్యలు తీసుకుంటామని పదే పదే చెప్పడం సమజసం కాదు. అయినా గౌరవసభ్యులు ఎంత ఆందోళన అయితే చెందుతున్నారో, అదే విధంగా ప్రభుత్వం కూడ చానిని సిరియస్‌గా తీసుకొని ఆలోచన చేసి నిన్ననే డి.జి.పి, కమీషనరు డిప్యూటి కమీషనరు గార్లతో వివరంగా చర్చలు జరిపాము. ముఖ్యంగా పిక్ పాకెటింగుకు సంబంధించి కొద్దిగా సంఖ్య తక్కువ అయిందని చెప్పడం కాదు. అయినా సంఖ్యను చెప్పి వాదించి సరిగా వుందని చెప్పడం న్యాయం కాదు. 1979 లో 604, 1980 లో 555, 1981 లో 184 పిక్ పాకెటింగ్ యిన్సిడెంట్స్ జరిగాయి సంఖ్యనుబట్టి చూస్తే తక్కువగా వుంది. అయితే యింకా ప్రయత్నాలు జరుగుతున్నాయి. కట్టుదిట్టమైనటువంటి చర్యలు తీసుకోవాలనే వుద్దేశముతో, ఉన్న అధికారులను పిలిపించి ఆదేశాలు

యివ్వడానికి సిద్ధంగా వున్నామని చెప్పడం జరిగింది. దానితోబాటు మన సంఘంలో కూడా కొంత మార్పు రావాలి. పోలీసువారే చేస్తేకాదు. కొంతవరకు ప్రజలు కూడ నిర్లక్ష్యంగా వ్యవహరించే సంగతులు వున్నాయి. ఆ సర్దుబాట్లని పిక్ పాకెటర్సు వాడుకునే సందర్భాలను మరిచిపోరాదు. అందుకని ప్రభుత్వాధికారులు కూడా కొంత మేరకు కేర్ ఫుల్ గా వుండాలని కోరుతున్నాను. కాగితము మీద ప్రాణి పోలీసు స్టేషనులో కంప్లైంటు యివ్వరు, రిపోర్టు యివ్వగా తరువాత చెబుతారు యిటువంటి సందర్భాలు వచ్చినప్పుడు ఆలోగా యీ సంగతులూ యితర కార్యక్రమాల్లో పడడం జరుగుతుంది. అయినప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఒక మాసంలోపల హైదరాబాదు నగరంలో యీ పరిస్థితులు యింప్రూవ్ అయ్యే అవకాశం వుంది.

(శ్రీ పి జనార్ధన రెడ్డి:... అంటే యీ హైదరాబాదులో వున్నవారిని వరంగల్, కరీంనగర్ లకు పంపిస్తారా?

(శ్రీ సి హెచ్ రాజేశ్వర రావు,—అధ్యక్షా, ఈ జేబుదొంగల బెడద చాలా పెద్ద ఎత్తున జరుగుతున్నది. అంకెలు చెప్పడం వుద్దేశం కాదని ప్రముఖులు చెప్పారనుకోండి. కాని దానికి సరైన రిజిస్టరు, మేంటెనెన్సు వుండనుకోను. ఇంత ప్రమాదకరమైనటువంటి దానిని యుద్ధప్రాతిపదిక పైన గాకున్నా తీవ్రమైనటువంటి చర్యలు తీసుకొని సమాజంగా గత అనేక దశాబ్దాల నుండి పోలీసువారు చేస్తున్న పద్ధతుల్లో కాకుండా ప్రభాకర్ రెడ్డిగారు హోంమినిస్టరు, మనమీద యుద్ధం ప్రకటించారు యిటో అటో తేల్చుకుంటారు అనే భయ భ్రాంతులు కలిగించే పద్ధతిలో ప్రభుత్వం చర్య తీసుకోకపోతే స్త్రీలకు పురుషులకు సామాన్యులకు రక్షణ లేకుండా ఉంటుంది. మీరు జాగ్రత్తగా వుండండి, ప్రయాణం చేసేటప్పుడు మీ జేబులు కాపాడుకోండి దొంగలు వున్నారు అని ప్రయాణీకులు జాగ్రత్తగా వుండాలని మంత్రిగారు చెబుతున్నారు, ఆ పద్ధతిలో పోకూడదంటే కాదు. నా మధ్యన నా జేబు కొట్టేశారు. ఎడ్వర్ బాగ్ లో స్నేహితుడి యింటికి వెళ్లి ముహూర్త సమయాన అక్షింతలు వేసే సమయములో జేబు కొట్టేశారు మీద పడి వత్తిడి చేసి పాకెటు కొట్టివేశారు.

(శ్రీ పి జనార్ధన రెడ్డి:—అది పిక్ పాకెటర్సుకు సుముహూర్తం.

(శ్రీ సి హెచ్. రాజేశ్వర రావు.—చాలా పెద్ద టెక్నిక్ తో దళారీలను ఏర్పాటు చేసుకొని యిది చేస్తున్నారు. పోలీసువారికి కంప్లైంటు చేయనివారు ఎంతోమంది వుంటారు. అందుకని ప్రభుత్వం ఒక పటకం రూపొందించి వారిపైన దాడి చేసే పద్ధతిలో కాంపేన్ చెయ్యాలని కోరుతున్నాను.

(శ్రీ కె. వెంకటకర రెడ్డి:—తప్పనిసరిగా యీ చర్యలు జరుగుతాయి. మీ అందరి సహకారముతో అధికారులు తప్పనిసరిగా కట్టుదిట్టమైనటువంటి చర్యలు తీసుకొని మాసం రోజుల్లో మీ అందరికి వెంటనే ఏ శాఖ చేస్తుందని చెబుతున్నాను.

శ్రీ ఎస్.నరసింహారెడ్డి:—పిక్ పాకెటర్స్ గాకుండా నగరములో మూడు రోజుల నుండి చూస్తున్నాము. శాంతిభద్రతలులేవు, మంగళసూత్రాల దొంగతనాలు మిగతా క్రైయిమ్స్ జరుగుతున్నాయి. అందుకని వాటిని కంట్రోలు చేయడానికి ఒక కట్టుదిట్టమైనటువంటి ఏర్పాటు పోలీసు డిపార్టుమెంటు ద్వారా చేయడానికి ఎఫిషియంటు ఆఫీసర్సును పోలీసు స్టేషన్స్‌లో వేయడానికి మంచి కమీషనరును వేయడానికి, సిటి ఎం ఎల్ ఏస్‌తో హోం మినిస్టరుగారు సమావేశం ఏర్పాటు చేసి లా అండ్ ఆర్డరు విషయములో డిస్కస్ చేస్తే బాగుంటుంది. దాన్ని గురించి మంత్రిగారు ఆలోచనచేస్తారా?

శ్రీ సీతెంచ్.విఠల్ రెడ్డి.—మంత్రిగారు గత సంవత్సరంకన్నా యీ సంవత్సరము కేసులు తగ్గిపోయాయని సంతృప్తిని వెలిబుచ్చారు. కాని పోలీసు వారికి సంబంధం వుంది గాబట్టి యీ కేసులు సంఖ్య తగ్గుతుంది. అది దృష్టిలో వుంచుకోవాలి. రెండవది, ఏదో చర్యలు తీసుకుంటామంటున్నారు. ప్రయాణీకులే జాగ్రత్త తీసుకోవాలంటున్నారు. ఎక్కడెక్కడైతే పర్యాణీకులు ట్యాక్సీలో నిలబడతారో అక్కడ జేబు దొంగలున్నారు జాగ్రత్త. పోలీసులు సహాయం చేయరు అని బోర్డు పెడితే వారు జాగ్రత్తగా ఉంటారు. కాబట్టి కనీసం అది అయినా చేస్తారా?

శ్రీ కె.ప్రభాకర రెడ్డి.—పలుమార్లు సంఘాలు పెడుతున్నాము. నగరంలోని శాసన సభ్యులతో, ఇతర నాయకులతో తొందరలోనే సమావేశం ఏర్పాటు చేసి వారి సహకారం కూడా కోరుతాము పోలీసులలో కూడా దొంగలు లేరని చెప్పడానికి నేను సాహసించను. వాటిని అరికట్టటకు చర్యలు తీసుకుంటాము.

(3) Firing at Maratur, Prakasam Dist., on 25-4-1981.

శ్రీ కె.చంద్రమౌళి:—అధ్యక్షా, గతనెల 25వ తేదీన రైతులు సుబిన్ ధరకు గిట్టు బాటు ధర లభించడం లేదనే దృష్టితో ఆ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావాలని రోడ్డు బంద్ నిర్వహించారు. ఆ రైతులు ఉదయం 7 1/2 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు రోడ్డు బంద్ నిర్వహించాలని నిర్ణయించుకున్నారు, ఉదయం 7 1/2 గంటలకు ప్రారంభించారు. ఉదయం 71/2 గంటలనుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు చాలా ప్రశాంతగా ఎటువంటి అలజడి లేకుండా జరిగింది. లారి డ్రయివర్లకు, టాక్సీ డ్రయివర్లకు, పాసింజర్లకు అందరికి ట్రాక్టర్ల ద్వారా మంచినీళ్లు తీసుకొని వచ్చి సరఫరా చేసారు. కొంతమంది పేషంట్సును జీపుల మీద చిలకలూరిపేట హాస్పిటలుకు పంపించారు, నేను, చిలకలూరిపేట శాసనసభ్యులు శ్రీ సాంబయ్యగారు అక్కడికిపోయి విచారిస్తే చాలా ప్రశాంతగా ఉందని పోలీసువారు కూడా ఒప్పుకున్నారు. పోలీసువారు సాయంత్రం 5 గంటల వరకు కాకుండా మధ్యాహ్నం 3 గంటలకే రోడ్డు బంద్‌ను ఆపివేయాలని చెబితే దానికి రైతులు ఒప్పుకోవడం జరిగింది. 5 గంటలకు కాకుండా మధ్యాహ్నం 3 గంటలకే బంద్ ఆపివేయాలనే నిర్ణయానికి వారు వచ్చారు. అక్కడ రోడ్డుకు అడ్డంగా పెట్టిన

రెండు ట్రాక్టర్లను తొలిగించి మూడవ ట్రాక్టరును జనం తొలిగిస్తూ ఉంటే ఉదయంనుంచి ఆక్కడున్న లారీ డ్రయివర్లు బాగా తాగి రైతుల మీద రాళ్లు రువ్వడం ప్రారంభించారు. అంతకుముందు డిస్పర్సు అయిన రైతులు చానితో తిరిగి అక్కడికి రావడం జరిగింది. జనం గుమిగూడుతున్నారని పోలీసువారు టియర్ గ్యాస్ ప్రయోగం చేయడం జరిగింది. అప్పుడు ప్రజలు చెల్లాచెదురు కావడం జరిగింది. శేషగిరిరావు అనే ఆయనను పోలీసులు పట్టుకొని పోలీసు వ్యానులో తీసుకొని వెళుతూ ఉంటే లారీ డ్రయివర్లు వచ్చి అతని మెడలోని బంగారపు గొలుసు పట్టుకొని వెళ్ళిపోయారు. అప్పుడు అలజడి జరుగుతూ ఉంటే పోలీసులు ఓపెన్ ఫైరింగు చేసారు. భగవంతుని దయవల్ల ఎవరికీ ఎటువంటి దెబ్బలుతగలలేదు. రైతులు బంద్ జరిపి వెళ్లిపోతూ ఉంటే లారీ డ్రయివర్లు, టాక్సీ డ్రయివర్లు వచ్చి రైతులమీద పడి కర్రలతో కొడుతూఉంటే పోలీసులు వారి జోలికి పోకుండా రైతులపై టియర్ గేస్ వదలడం, ఫైరింగు చేయడం జరిగింది. ఆ విధంగా లారీ డ్రయివర్లు, టాక్సీ డ్రయివర్లు ప్రవర్తిస్తే వారిమీద పోలీసు చర్య తీసుకోకుండా రైతులమీద చర్య తీసుకొనడం చాలా అన్యాయం. ముగ్గురు రైతులను కస్టడిలోకి తీసుకొని వారిని పోలీసు స్టేషనులో పెట్టడం జరిగింది. ఈ విషయం తెలిసి నేను, చిలకలూరిపేట శాసనసభ్యులు శ్రీ సాంబయ్యగారు పోయి ఎస్.పి., ఎస్.పి గార్లతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంలో పోలీసువారి ప్రవర్తన బాగుండ లేదని మనవిచేస్తున్నాను. మేము వారితో మాట్లాడిన తరువాత మళ్ళీమీద వారిని వదలిపెట్టారు. వారిమీద, మరికొంతమందిమీద 307 క్రింద కేసులు పెట్టారని తెలుస్తున్నది. ఇది చాలా అన్యాయమైన విషయం. అక్కడ రైతులు ఎటువంటి పోరాటం చేయలేదు. ఎవరికి కష్టం రాకుండా వారు శాంతియుతంగా చేస్తే వారిమీద కేసులు పెట్టడం చాలా అన్యాయం. ప్రభుత్వం ఈ విషయం గురించి ఆలోచించి రైతులమీద పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ పి. సుబ్బయ్య :— అధ్యక్షా, 28వ తేదీన నేను కూడా ఆ గ్రామం పోవడం జరిగింది. అక్కడి రైతాంగంతో, ఇతరులతో ఈ ఫైరింగు విషయం గురించి విచారించాను. సువిన్ ప్రైతికి మద్దతు ధర లేకపోవడం వల్ల, కొనే నాధుడు లేకపోవడంవల్ల వారు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చుటకు ఆందోళనా కార్యక్రమం చేబట్టారు. అందులో భాగంగా రోడ్డు బంద్‌ను నిర్వహించారు. అచ్చట వారు చాలా శాంతియుతంగా జరుపుతూ ఉంటే దానిని పోలీసువారు రెచ్చగొట్టారు. ఆ రోడ్డు బంద్ చాలా ప్రశాంతంగా జరిగింది. అక్కడున్నటు తట్టి పోలీసువారే ఆ జరిగిన ఫైరింగుకు బాధ్యులని విచారణ చేసిన దానినిబట్టి తెలుస్తున్నది. అచ్చట శేషగిరి అనే అతని మెడవంచి పోలీసులు కొట్టారు. ఆ విధంగా రైతులను అవమానపరచారని అచ్చటికి రైతులందరూ వచ్చారు. వారందరూ రావడం చూసి పోలీసులు గాలిలోకి కాల్పులు కాల్చారు. ఆదృష్ట వశాత్తూ ఎటువంటి మర్పటనా జరగలేదు. అక్కడ తీవ్రమైన పరిస్థితి ఏర్పడింది. ఆ పరిస్థితి నర్మిమంగా సర్దుమణిగేటట్లు చేయకుండా లారీ చార్జి చేయడం

జరిగింది. ఇప్పుడు ఆ రైతులమీద సి.ఆర్ పి సెక్షన్ 307 క్రింద కేసులు పెట్టారని తెలుస్తున్నది. ఆ రైతాంగం ఏమి తప్పు చేయలేదు. వారు గిట్టుబాటు ధర కోసం శాంతియుతంగా రోడ్డు బందు నిర్వహించారు. వారు ఒక్కళ్ళ రైతులమీద కేసులు పెడితే వాటిని ఉపసంహరించుకోవడం సబబు, వ్యాయమని మనవి చేస్తున్నాను. ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీసువారిమీద చర్య తీసుకోవాలని, వారికి సరైన ఇన్స్ట్రక్షన్స్ ఇవ్వాలని మనవిచేస్తున్నాను. ఇటువంటి విషయాలలో పోలీసుల జోక్యం చేసుకోకుండా ఉండాలని కూడా కోరుతున్నాను.

1-00 a.m.

(శ్రీ కె. భాస్కర రెడ్డి :—అధ్యక్షా, శ్రీ నాదీశ్వరరావుగారు, జనార్ధన రెడ్డిగారు వారి విషయాలు చెప్పారు. ఆ నాడు శాంతియుతముగా సుమారు 5000 మంది వ్యవసాయదారులు, రైతులు అక్కడికి రావడం ఆ తరువాత వారంతా డిస్పర్స్ అయ్యే ప్రయత్నం చేయడం, కాని వెళ్ళేప్పుడు అక్కడ కొంతమంది ఆందోళన కారులు లారీలపైన రాళ్లు రువ్వడం దానినుంచి సుమారు 10 నుంచి 15 మంది లారీ డ్రైవర్లు గాయపడడం ఆ తరువాత టియర్ గ్యాస్ గాని లాటీ చార్జి గాని గాల్లోకి ఫైరింగ్ గాని చేయడం మాత్రం జరిగింది. దాంలో ఎవరూ గాయపడలేదు అన్న సంగతి మీరు చెప్పినారు కాని లారీ డ్రైవరుని కొట్టడంవల్ల దౌర్జన్యం జరగడంవల్ల ఆ చర్యలు తీసుకోక తప్పలేదు. పోలీసులు అనవసరంగా చేశారు అనేది ఎస్టాబ్లిష్ కాదు. తరువాత పోలీసువారు పెట్టిన కేసులు ఉపసంహరించుకోమని పెద్దలు శాసన సభ్యులు ఇప్పుడే కోరినారు. ఈ నాడే జి.ఏ.డి. వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది దానిలో ఒకటి 307 సి.ఆర్. పి. సి. క్రింద ఉన్నట్లుగా నాకు వార్త అందింది. దానిని పరిశీలించి ఎంతవరకు సహాయము చేయగలుగుతామో పరిశీలించి ఒక నిర్ణయం తీసుకుంటామని మాత్రం మనవి చేస్తున్నాను.

(శ్రీ వి శోభనాద్రీశ్వరరావు :—అధ్యక్షా, ఒకే ఒక విషయం ఏమిటంటే ఇప్పుడు అనేక సందర్భాలలో మంత్రులకు గాని శాసన సభ్యులకుగాని, మామూలు ప్రజలకు చాలమందికి అనుభవము ఉంటుంది నేషనల్ హైవేస్ మీద లారీ డ్రైవర్లు లారీలు తోలుతూ ఎదురుగా వచ్చే లారీ డ్రైవరుతో ఘర్షణ పెట్టుకునో ఆర్ టి సి. బస్ డ్రైవరుతో ఘర్షణ పెట్టుకునో లేకపోతే ఎక్కడైనా పోలీసువాళ్ళు చెక్ చేస్తూ ఉంటే వారితో ఘర్షణ పెట్టుకునో 4, 5 గంటలసేపు ట్రాఫిక్ మొత్తాన్ని ఆపు చేసిన సంఘటనలు అనేకము. చూస్తున్నాము. అటువంటిది ఇక్కడ ప్రశాంతంగా, వారు ఏదో ఇబ్బంది పడి వారికి గిట్టుబాటు కాక ఆందోళన కార్యక్రమంలో చివరి భాగముగా శాంతియుతముగా చేస్తే అక్కడ అగిన వారందరికి మంచినీళ్ళు ఇస్తూ హాస్పటల్‌కి తీసుకువెడుతూ ఉంటే ఈ లారీ డ్రైవర్లు అట్లా అవడానికి వారికి మాత్రమే హక్కు ఉన్నట్లు రైతులకు ఇబ్బందివచ్చినప్పుడు రైతులు ఆపకూడదు అన్నట్లుగా ప్రవర్తించారు. అక్కడ జరిగిన కిల్లాడి ఏమిటంటే సర్కిల్ ఇన్స్‌పెక్టరు గోపాలరావు ఎవరైతే కళాశాల్‌లో జరిగిన పోలీసు ఫైరింగుకి బాధ్యుడు అయివుంటాడో ఈ లారీ డ్రైవర్లను ఇన్‌వెస్టిగేట్ చేశాడు. వారిని ఆయన ఎక్కడికి

చేశారు. దాని మూలాన అసలు ఈ ఘర్షణలు జరిగాయి. మంత్రిగారు ఫార్మర్సుతో పూర్తిగా సంబంధం ఉన్నదనిపిస్తుంది. దయచేసి fo. no fault of the farmers, for a genuine and just demand and that too while taking a peaceful course of action, the Government should not penalise them. They should be released and the matter settled within a fortnight.

మీరు పరిశీలించి దీంట్లో ఏమి ఉందో చూసి చేయమని అంటున్నారు. మేము అడిగేది ఏమిటంటే అది చాల అన్యాయము. గవర్నమెంటు చేసినది. తగిన చర్య కాదు కాబట్టి ఫోర్తుకైటుగా ఈ అప్పుడు కేసు తీసివేయమని మీరు ఇన్స్ట్రక్షన్స్ ఇవ్వడం చాల అవసరం. ఆ పర్టిక్యులర్ ఇన్స్పెక్టర్ బాలరావుని అక్కడనుంచి ఇంకొక చోటికి పంపించమని కోరుతున్నాము.

(శ్రీ కె. ప్రభాకరరెడ్డి:— అది ఎక్కువగా ఏమీ జరగలేదు. నలుగురు గురించి ఉదయమే చెప్పాను. రైతులు శాంతియుతంగా చేసేవారిని ప్రభుత్వము ఏ మాత్రము ఆటంకము చేయదు, చేయకూడదు తప్పనిసరిగా పరిశీలిస్తాము అని చెప్పాను.

Re: Waylaying of buses and lorries in Kurnool District

Sri H. Satyanarayana:- Sir with a heavy heart I am making this statement.

Highway robberies in buses has become almost common in Kurnool District. As the Hon'ble Speaker has also seen in papers' twenty days ago, a bus which was going from Kurnool to Bijinepally as waylaid by gangsters by putting some boulders and then all the passengers were relieved of their valuables and the bag of the Conductor was also snatched. Property worth about Rs.14,000 was lost. Earlier to this incident, a bus which was coming from Yemmiganur to Adoni was also waylaid near Kothakal and the samething happened. One thing about these highway robberies of vehicles is, that these gangsters are very impartial, they have not even left the Principal Secretary to the Government. To that extent they are very impartial.

I only request that the Government should take very strict measure to stop these menaces either by providing police escort to these buses or do something to prevent these menaces, so that the passengers can travel safely. Let alone the property is lost-but you know some of the people were also injurned by these gangsters. So' I request the Hon'ble Home Minister to take necessary steps to stop this meance.

Sri K. Prabhakara Reddy:—Sir, on 25-4-1981 at about 22.00 hours when the A.P.S.R.T.C bus, APZ 6031 was proceeding with 41

passengers from Kurnool to Bijinepally six unkown persons stopped the bus at Thotacherla dibba, by placing stone boulders etc., throughout and pelted stones towards the bus. The offenders were armed with knives and sticks, holding torch light. threatened the conductor and snatched away a Kohinoor HMT watch and leather bag containing Rs. 455/- and keys etc., from him. They also relived 17 passengers of their cash amounting to Rs. 1,055, two watchs, gold chain, gold ring, two pairs of ear-rings, one gold nose-top and new cloth worth about Rs. 1,200 a pair of silver Kapulu, two silver lingams by searching one after another. The total propeity stolen was worth Rs. 12-000/- The offenders were of medium height, black in complexsion - and speaking Kurnool district telugu. A case in Crime No:14/81 under section 395, 341, 342 - 7 / IPC were registered in Bethamcherla Police Station, and subsequently transferred to Urvakonda Police Station - the point of jurisdiction, where it was registered as Crime-No: 33/81 under section 395/IPC.

